RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 13 । జూలై । 2026

# పిఎసిఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్‌కు ఘన సత్కారం



**రాజాపేట, జులై 12(తెలంగాణ వాణి విలేఖరి)**
రాజాపేట మండలం రేణికుంట పిఎసిఎస్ చైర్మన్ గా నియమితులై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన నమిల మహేందర్ గౌడ్ కు ఆదివారం వంగపల్లి సభా వేదికపై పలువురు శాలువాలు పూలమాలలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, చల్లూరు గ్రామ సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య, డైరెక్టర్ చెట్కూరి గౌరయ్య, ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి ఇంజ నరేష్, సట్టు సిద్ధులు, గుర్రం శ్రవణ్, పుంటికూర మహేష్, కరాటే బాల నర్సయ్య, జంపయ్య, రామ్ గళ్ళ కృష్ణ, రేగు సిద్దులు, బొడ్డుల నగేష్, రాజాపేట ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, రమేష్, బల్ల మహేష్, సుధాకర్ తదితరులున్నారు.

# లైఫ్ స్టైల్ డిజార్డర్ వల్లనే అనేక రోగాలు



డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ గురించి మీకు ఇదివరకే తెలిస్తే ఫర్వాలేదు.తెలియక పోతే మాత్రం ఆ డాక్టర్ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని నా అభిప్రా యం.ఆయన గురించి తెలి యని వాళ్ళకోసమే నా ప్రయత్నం. కరీంనగర్ పట్టణంలోనే పుట్టి,అక్కడే చదువు కున్న డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ కరీంనగర్ పట్టణం లో టైమ్ న్యూరో కేర్ పేరుతో అత్యంత ఆధుని కమైన వసతులతో కూడిన ఆసుపత్రిని నిర్వహిస్తూ సంబంధిత రోగులకు వైద్య సేవలను అందిస్తున్నారు. ఆయన తండ్రి మిలిటర్ సర్వీస్ చేసి రిటైర్ అయ్యారు. తల్లి గృహిణి ఆయనకు తమ్ముడు ఉన్నాడు.విక్రాంత్ సింగ్ ఠాకూర్ ఎం.బి.బి.ఎస్.చదివిన తర్వాత కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాల నుండి ఎం.డి.జనరల్ మెడిసిన్ చేశారు.కరీంనగర్ చెలిమెడ ఆనందరావు మెడికల్ కాలేజీ నుండి న్యూరో లో డి.ఎం. కోర్సును చదివారు.హైదరా బాద్ కు చెందిన పావని రెడ్డి తో ఆయన ప్రేమ వివాహం జరిగింది.ఆ దంపతులకు పిల్లలు ఉన్నారు. ఆయన గురించి ఇంతవరకే చెప్పు కుంటే నేను రాయడంలో ఎలాంటి అర్థంలేదు.డాక్టర్ విక్రాం త్ సింగ్ ఠాకూర్ గురించి మరెంతో చెప్పుకోవా ల్సి ఉంది కాబట్టే,ఆయన గురించి తెలియని వారికి తెలపాలన్న తపనతో నేను చేసిన ప్రయత్నం మాత్రమే.నేను ఆయన గురించి నిన్ననే నా మనవరాలు ఆవునూరి ప్రణీత చెబితే వినడం జరి గింది.నేను ఆయన వీడియో లను ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ లలో కొన్ని చూసి మాత్రమే ఇలా స్పంది స్తున్నాను,కానీ ఆయ నతో నేనెప్పుడు కలిసింది లేదు, అలాగే,ఆయనతో నాకు వ్యక్తిగత పరిచయం అసలే లేదు అని గమనించాలి. అలాగే ఆయనకు నేను ప్రచార కార్యకర్తను కానేకాదు. అన్ని రంగాల్లో మోసాలు, అబద్ధాలు రాజ్యమేలుతున్న ప్రస్తుత సమాజంలో తాను చేస్తున్న వృత్తిలో నిరంతర అధ్యయనాల ద్వారా నిర్ధా రించుకుని,తాను స్వయంగా విశ్వసించిన నిజాలను తన తోటి మనుషులతో పంచు కోవడానికి ఎంతో సాహసం చేయాలి,అందుకు మరెంతో ఎంతో ధైర్యం కావాలి.నిలువె ల్లా స్వార్థం నిండి సమాజాన్ని దోచుకుంటున్న కొందరు పెద్దలు ఆయా సందర్భాల్లో కోర్టు బోను ఎక్కినప్పుడు న్యాయ దేవత సాక్షిగా అన్ని నిజాలనే చెపుతాను అంటూ తాను నమ్మిన దేవుడిపైన గాని తాను విశ్వసిస్తున్న మత గ్రంథం పైగాని ప్రమాణం చేసి అన్ని అబద్ధాలే చెబుతున్న రోజులివి.ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ తన దగ్గరకు చికిత్స కోసం వచ్చే రోగులకు ఒకవైపు చికిత్స అందిస్తూనే,మరో వైపు రోగాల బారిన పడకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అను నిత్యం వారికి అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం ఇక్కడ చర్చనీయాంశం.నేను మొదట మనిషిని,ఆ తర్వాతే డాక్టర్న య్యాను.నేను నా కుటుంబాన్ని ఎంతగా ఇష్టపడతానో, తోటి ప్రజలను అంతే ఇష్టంగా ప్రేమిస్తాను,అది నా స్వభావంలోనే ఉందని అంటాడు.రోగాలను నయం చేయడమే కాదు,పవిత్రమైన వృత్తిలో ఉన్న నేను వారిని రోగాల బారిన పడకుండా చైతన్య పరచడం నా వృత్తి ధర్మం కూడా అంటాడు.అందుకే రోగులను కేవలం కుటుంబ సభ్యులుగా భావించడమే కాదు,మనస్ఫూర్తిగా స్వీకరిం చి అదేపనిగా చెబుతూనే వుంటాను అంటాడు డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్.ఇలా తన వద్దకు వచ్చే రోగులకు, వాళ్ళ కుటుంబ సభ్యులకు అతి సాధారణ తెలుగు భాషలో నిరక్షరాస్యులకు సైతం అర్థమయ్యే రీతిలో చెప్పడమే కాదు,ఆయన చెప్పే విషయాలను ఇన్స్టా గ్రామ్,ఫేస్ బుక్,యూ ట్యూబ్ లలో వీడియోలను పోస్ట్ చేస్తుంటారు.ఈయన చేసిన వీడియోలు వైరల్ అయ్యా యి.వివిధ మాధ్యమాల ద్వారా లక్షలాది మందికి ఆయన మాటలు చేరుతు న్నాయి.మనం మనశరీరానికి అవసరానికి మించిన కార్బో హైడ్రేట్ల(పిండి పదార్థాల)ను తీసుకుంటున్నాం, అలాగే అవసరమైన ప్రోటీన్(మాంస కృత్తులను),ఫ్యాట్స్(కొవ్వు పదార్థాలను)ను,పీచు పదార్థాలను తీసుకోవడంలేదని ఆయన చెపుతుంటారు.ప్రజలు వివిధ రకాల రోగాలకు గురి కావడానికి తాము తీసు కునే ఆహారంలో మనం నిత్యం వినియోగించే చక్కెర తోపాటు రిఫైండ్ ఆయిల్ ప్రధాన కారణమని ఆయన ఘంటాపథంగా చెబుతారు. తలిదండ్రులు తమ పిల్లలకు చాక్లెట్లు,బిస్కట్లు,ఐస్క్రీం లు లాంటి వాటిని తినిపించి,వారి భవిష్యత్తును రోగాలమయం చేస్తున్నా రని డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ ఆవేదన చెందుతారు.కరీంనగర్ లో తాను తన కుటుంబ సాధారణ అవసరాల మేరకే సంపాదిస్తున్నాను,అత్యాశ ఏనాడు లేదని,లక్షలాది కుటుంబాలకు చెందిన పేద ప్రజలు రోగాల బారిన పడి చికిత్స చేయించు కోలేని దయనీయ పరిస్థితిని స్వయంగా చూసి తాను ఈ మార్గాన్ని ఎన్నుకున్నానని.నేను చేస్తున్న ప్రయత్నాలు గిట్టని కొందరు నాకు పిచ్చిలేచిందని,ప్రజల్లో నా పట్ల అనుమానాలను కలిగించేం దుకు ప్రయత్నించారని డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ తన వీడియోల్లో ప్రస్తావించారు.నేను నా మార్గంలో ఒక డాక్టర్ గానే కాదు,మానవత్వమున్న మనిషిగా ప్రయాణిస్తున్న సందర్భాల్లో అనేక అవమానా లను ఎదుర్కొన్నానని ఆయ న చెప్పారు.ప్రస్తుత సమా జంలో ఏ వృత్తిలో వున్నవా రైనా ఒక మంచి విషయాన్ని చెప్పినప్పుడు ఇవన్నీ సర్వసా ధారణంగా ఉంటాయని, మంచి విషయం ఎప్పుడూ చేదుగానే వుంటుందని, అందుకే నేను వైద్య వృత్తి ద్వారా,మనిషిగా నేర్చుకున్న విషయాలను ఎన్ని అవరో ధాలు ఎదురైనా నిరంతరం చెపుతూనేవుంటానని ఆయన తన వీడియోల్లో స్పష్టం చేశారు.ఎందుకంటే మంచి విషయం చెబితే నేటి సమాజంలో మొదట అవమానిస్తారు, తర్వాత అనుమాని స్తారు, ఆ తర్వాత అనుసరిస్తారు అన్న విషయాల పట్ల తనకు సంపూ ర్ణ అవగాహన ఉందని అంటారు.నఆ విషయంలో అదే రుజువైందని ఆయన అంటారు.నేను ఆయన వీడియోలు చూసినప్పుడు ఆయన మానవత్వం కలిగిన సున్నిత హృదయుడని నాకు అర్థమైంది.ఈ సమాజానికి ఇప్పుడు కావాల్సింది కార్పో రేట్ వైద్యం కాదు,ఇలాంటి ప్రజా వైద్యుల అవసరం అనివార్యంగా ఉంది.ఈయన గురించి తెలుసుకో వాలంటే మీరు కూడా ఆయన వీడియోలు చూడండి.డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ నేను మీ వీడియోలో చూసాను.ప్రజల పక్షపాతిగా మీతో వ్యక్తిగత పరిచయం లేకున్నా మీరు చేస్తున్న ప్రయత్నాలకు నాలాంటి వారు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారు.ఇదే విధంగా ముందుకు నడవండి.మీ వెంట మేం ఉన్నాం. శుభాభినందనలు.



**ఆవునూరి సమ్మయ్య**

# అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**జమ్మికుంట, జూలై 12 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభ, మహిళా, యువజన సంఘాల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు కన్నా కృష్ణ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడిగా లెంకలపల్లి శరత్ కుమార్, మహిళా అధ్యక్షురాలిగా దొడ్డ సునీత, యువజన అధ్యక్షుడిగా గౌరిశెట్టి వైష్ణవ్‌తో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్ ప్రశాంత్ కుమార్ పాల్గొని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లెంకలపల్లిశరత్ కుమార్‌మాట్లాడుతూఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ మహోత్సవంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి తొడుపునూరి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు అయితా సుధాకర్, ఆకినపల్లి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్, పారిశ్రామికవేత్త బచ్చు వీర్లింగం, ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రముఖవ్యాపారిముక్కశివకుమార్‌పాల్గొన్నారు.అలాగే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి చందా రాజు, ఆవోప జమ్మికుంట అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్,వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు జి.వి. సతీష్, మండల ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కొండ్లె పాపయ్య, ఐతా విజయ కుమార్, ఎన్నికల కన్వీనర్ బాదం రమేష్ బాబు, కో-కన్వీ నర్ రాఘవేందర్, ప్రముఖ వ్యాపారులు అయిత యుగంధర్, జడల శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు లెంకలపల్లి శంకరయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు,పట్టణప్రముఖులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజమంతా కదలిరావాలి

## మంత్రి కొండా సురేఖ



**హనుమకొండ:జూలై 12 (తెలంగాణ వాణి)**
మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందు కు రావాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చా రు.యువతను మత్తు పదార్థా ల బారిన పడకుండా కాపా డేందుకు అవగాహన కార్య క్రమాలు అత్యంత అవసర మని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించనున్న 'సే నో టు డ్రగ్స్' 2కే అవగాహన ర్యాలీ పోస్టర్‌ను మంత్రి కొండా సురేఖ ఆదివారం ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,మాదక ద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేయడ మే కాకుండా కుటుంబాలు,సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మీడియా,విద్యా సంస్థలు,ప్రజలు భాగస్వాము లు కావాలని సూచించారు. సామాజిక బాధ్యతతో టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినం దిస్తూ,ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షు లు నారగొని పురుషోత్తం మాట్లాడుతూ,మాదక ద్రవ్యా లపై నిరంతర అవగాహన ద్వారానే యువతను రక్షించ గలమన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, సమా జంలో చైతన్యం పెంపొందిం చేందుకు జర్నలిస్టులు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ ,జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ, జూలై 23న నిర్వహించే 2కే ర్యాలీలో విద్యార్థులు,యువ త, ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జే యూ రాష్ట్ర,జిల్లా నాయకులు వేణు నగేష్ గౌడ్, నరేష్ గౌడ్,వరంగల్ జిల్లా కమిటీ ఈద శ్రీనాథ్,నాగపురి అవినాష్ కౌడగాని మోహన్ రావు,తదితరులు పాల్గొ న్నారు.

# మహిమ హాస్పిటల్స్‌లో ఆరు రోజుల మెగా హెల్త్ క్యాంప్




## - 13 నుంచి 18 వరకు ఉచిత వైద్య సేవలు

**పటాన్ చెరు, జూలై 12 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
మయూరి నగర్, బీరంగూడలో ఉన్న మహిమ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగనుంది.ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు తెలియజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిమ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ, నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలను ప్రజలకు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నిపుణులైన వైద్యుల ద్వారా ఆరోగ్య పరీక్షలు,వైద్య సలహాలు అందించనున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు, బీరంగూడ, మయూరి నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గందరగోళం వద్దు.. సులభంగా ఎస్ఐఆర్ ఫారమ్‌ను పూర్తి చేయండి: మెట్టుశ్రీధర్



**పటాన్ చెరు, జూలై 12,(తెలంగాణ వాణి రిపోర్టర్):**
రాష్ట్రంలో భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన గడువు ముగింపు దశకు చేరుకుందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఎలాంటి అపోహలకు లోనుకాకుండా సులభమైన పద్ధతిలో ఈ ఫారమ్ ను పూర్తి చేయాలని సామాజిక కార్యకర్త, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియ జేశారు.ఈ ఎస్ఐఆర్ ఫారమ్‌లో కేవలం మూడు సులభమైన స్టెప్స్ మాత్రమే ఉన్నాయని, ప్రజలు దీనిని సులభంగా అర్థం చేసుకుని పూర్తి చేయవచ్చని ఆయన వివరించారు.

**ఫారమ్ పూర్తి చేయు విధానం (3 ముఖ్యమైన స్టెప్స్):**
స్టెప్ 1 (మొదటి కాలమ్): 2002 సంవత్సరంలో మీకు ఓటు హక్కు ఉండి, అప్పటి ఓటర్ లిస్టులో మీ పేరు ఉన్నట్లయితే, ఆ వివరాలను ఇక్కడ పూరించాలి. స్టెప్ 2 (రెండవ కాలమ్): ఒకవేళ 2002 నాటికి మీకు ఓటు లేకపోయినట్లయితే, మీ తల్లి, తండ్రి లేదా మీ తాతలకు సంబంధించిన నాటి ఓటు వివరాలను ఈ కాలమ్‌లో నమోదు చేయవచ్చు. స్టెప్ 3 (మూడవ కాలమ్ - అందరికీ సామాన్యం): ఈ కాలమ్‌లో మీ ప్రస్తుత వ్యక్తిగత వివరాలైన ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, తండ్రి/తల్లి పేరు మరియు భార్య లేదా భర్తకు సంబంధించిన ఓటర్ ఐడీ నంబర్లను నమోదు చేయాల్సి ఉంటుంది. పాత ఓటర్ వివరాల కొరకు యాప్ వినియోగం: 2002 నాటి ఓటర్ వివరాలపై స్పష్టత లేని వారు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని, భారత ఎన్నికల సంఘానికి సంబంధించిన అధికారిక మొబైల్ యాప్ ద్వారా అప్పటి ఓటర్ లిస్టును సులభంగా పొందవచ్చని శ్రీధర్ తెలిపారు. ఈ యాప్‌లో మీ శాసనసభ నియోజకవర్గం సంఖ్య, పోలింగ్ స్టేషన్ నంబర్, సీరియల్ నంబర్ వంటి పూర్తి వివ రాలు అందుబాటులో ఉంటాయని, వాటి సహాయంతో ఫారమ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.చివరి తేదీ దగ్గరపడుతున్నందున, ఓటర్లు ఎవరూ గందరగోళానికి గురి కాకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# జానకమ్మ మరణం కళా రంగానికి తీరనిలోటు

## గడిపె మల్లేశ్ టివి,రెడియో జానపద గాయకులు



**హుస్నాబాద్ జూలై 12 (తెలంగాణ వాణి ఆర్ సి)**
దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచంలో జానకి తన గాన మాధుర్యంతోసంగీతాభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ తెలిపారు. అనేక చిత్రాల్లో పాత్ర సన్నివేశాలకు, సందర్భాలకు అనుగుణంగా నవరసాలను పలికిస్తూ జానకి పాడిన పాటలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయని జానకమ్మ తెలుగు వారు కావడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణమని గడిపె మల్లేశ్ అన్నారు.జానకి వేలాది తెలుగు, తమిళం, హిందీతో పాటుగా మొత్తం 17 భాషల్లో 50 వేలకు పైగా పాటలు పాడి అనే జాతీయ పురస్కారాలు అందుకున్నారని గడిపె మల్లేశ్ గుర్తుచేశారు. జానకమ్మ మరణం భారత చలన చిత్ర పరిశ్రమకే కాకుండా కోట్లాది సంగీతాభిమానులకు తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకురాలని జానకి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత గాయకులు తెల్లం మురళి మధు,బోయిని సంపత్, కునుసోత్ భద్రు నాయక్, డాక్టర్తైదలఅంజయ్య,దేవర కనకయ్య,వరుకొలు కళా చందర్,పిట్టలతిరుపతి,నన్నే అజయ్ కుమార్,గజ్జెల కనకయ్య,చిట్టి దేవేందర్ రెడ్డి,ఎర్రమరాజు దేవరాజు,తూర్పాటి మహెందర్,పత్తేం రమేష్ తదితరులు సంతాపం ప్రకటించారు.

# కలెక్టరేట్ ఎదుట నేడు టీడబ్ల్యూజేఎఫ్ నిరసన

**అర్హులైన జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్‌లు ఇవ్వాలి**

**ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సమస్యలన్నీ పరిష్కరించాలి**

**జర్నలిస్టులు భారీగా తరలిరండి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్
TWJF

**ఖమ్మం, జూలై 12, (తెలంగాణ వాణి)**
వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ - 2843) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం చేపట్టే నిరసనను విజయవంతం చేయాల్సిందిగా జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొద్దిమందికి మాత్రమే అక్రిడిటేషన్ ల జారీ సరికాదని తెలిపారు. జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సు పాసులతో పాటు కొత్త మెట్రో పాసులను ఉచితంగా జారీచేయాలని కోరారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలన్నీ పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈనెల 4న రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాలకు అనుగుణంగా జూలై 13న సోమవారం ఉదయం 11 గంటల నుంచి కలెక్టరేట్ వద్ద నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల నుంచి కూడా పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలాల్సిందిగా కోరారు.

# హనుమాన్ నగర్ పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జూలై 12, (తెలంగాణ వాణి)**
సుభాష్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భాను ప్రకాష్ అధ్యక్షతన 14 ముది రాజ్ సంఘాలు కలిసి హను మాన్ నగర్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి పనుల ను చేపట్టారు. మున్సిపల్ సాధారణ నిధుల నుండి మేయర్ కొనగల శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ బైరి అపర్ణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ల తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడు తూ గతంలో దేవాలయ అభివృద్ధికి తాను స్వయంగా బాత్రూమ్ తదితర పనులు చేయించినట్లు తెలిపారు. ఇప్పుడు గుడి ఫ్లోరింగ్ పనుల కోసం మేయర్ ను కోరగా, మేయర్ తక్షణమే స్పందించారని అన్నారు.రాబోయే బోనాల పండుగ మరియు పెద్దమ్మ జాతరకు ముందే ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈరోజు పనులు ప్రారంభించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి పలువురు ముదిరాజ్ సంఘాల నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.